

దర్శి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి, వెంకాయమ్మ



దర్శి: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



వైపాలెం వైద్యశాలలో సిబ్బందికి చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి



వై.పాలెం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

- భారీగా తరలి వచ్చిన వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు
- కేక్ కట్ చేసి మహిళలకు చీరలు, రోగులకు పండ్లు పంపిణీ
- ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు బూచేపల్లి, తాటిపర్తి

వాడవాడలా

జగనన్న జన్మదిన వేడుకలు

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు శనివారం వాడవాడలా నిర్వహించారు. జగనన్న అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దర్శి, వై.పాలెం నియోజకవర్గాల్లో జగన్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. దర్శిలో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు అన్నదానం, రక్తదాన శిబిరాల్లో పాల్గొన్నారు. వై.పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పలు ముఖ్య కార్యక్రమాలకు హాజరయ్యారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని కేక్ కట్ చేశారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పారిశుధ్య పనులు, రోగులకు సేవలు అందించే వారికి, రోగులకు పండ్లు, బ్రెడ్‌లతో పాటు చీరలు అందచేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో జగనన్న జన్మదిన సంబరాలు అంబరాన్నంటాయి. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మందుల ఆదిశేషు, ఆదిత్య విద్యాసంస్థల అధినేత సూరే రమేష్, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్‌లు ఆర్.అరుణాబాయి, కె.వెంకటేశ్వరరెడ్డి, డి.సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆళ్ల ఆంజనేయరెడ్డి, మార్తాల సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు కె.గురుప్రసాద్, సూరె ప్రసాద్, యక్కలి రాంబాబు, ఎం.సుబ్బారావు, దోగిపర్తి సంతోష్, వివిధ విభాగాల నాయకులు ఎన్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, రాములు నాయక్, షేక్ వలీ, చిలకల అంకిరెడ్డి, మేడగం వెంకటరెడ్డి, హరిబాబు నాయక్, వెన్నా మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి రోషిరెడ్డి, షేక్ ఉస్మాన్, చెన్నయ్య పాల్గొన్నారు.

పాలుట్ల గిరిజన గూడెంలో..

నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజన గూడెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. శనివారం ఆ గూడెం గిరిజనులు జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గిరిజన మహిళలు వీధుల్లోకి వచ్చి తమ సంప్రదాయ నృత్యాలు చేశారు. గిరిజన గూడెంలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వారిని మరింతగా ప్రోత్సహించేందుకు గిరిజన సంక్షేమ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్‌ను అక్కడికి పంపారు. ఈ సందర్భంగా పాలుట్ల గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడంతో పాటు రైతు భరోసా వర్తింపజేశాడని, బ్యాంకుల్లో రుణసదుపాయం కల్పించాడని, నవరత్నాల పథకాలు తమ గుడిసెల వద్దకు చేర్చారని అటువంటి నాయకుడిని తాము ఎన్నడూ మరవలేమని వారు ఆనందం వ్యక్తం చేశారు. పాలుట్ల పంచాయతీ సర్పంచ్ హనిమిబాయి, సురేష్ నాయక్, అంజినాయక్, తులసి నాయక్, సురేంద్ర నాయక్, నాగులు నాయక్, కుడుముల అంజయ్య, బయన్న పాల్గొన్నారు.

పేదల గుండెల్లో జగనన్నకే స్థానం: బూచేపల్లి

దర్శి: గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాటకు కట్టుబడి వందశాతం హామీలు అమలు పరిచిన సీఎంగా పేదల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఒకే ఒక్క వ్యక్తి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అని దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సెంటర్‌లో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు హాజరై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. బూచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన తన తల్లి వెంకాయమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం గడియారం స్తంభం సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మలు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన ప్రతి కార్యకర్తను స్వయంగా కలిసి అభినందనలు తెలిపారు. వెయ్యి మందికిపైగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రజలందరికీ అన్నదానం చేశారు. జగనన్న పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జై జగన్, జై బూచేపల్లి..అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి అండగా నిలబడి పథకాలు అందించిన గొప్ప వ్యక్తి జగనన్నే అన్నారు. రాష్ట్రానికి జగనన్న అవసరం ఎంతో ఉందని.. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేదల జీవితాల్లో వెలుగులు నిండాలన్నా.. మళ్లీ జగనన్న సీఎం కావాలని చెప్పారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని ఒకే ఒక్క నాయకుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని చెప్పారు. ఐదేళ్లు ఎన్ని కష్టాలు వచ్చినా దిగ్విజయంగా పథకాలన్నీ అమలు చేసిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండల కన్వీనర్‌లు వెన్నపూస వెంకటరెడ్డి, యన్నాబత్తిన సుబ్బయ్య, కాకర్ల కృష్ణారెడ్డి, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎమ్ బాషా, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కొల్లా ఉదయ్‌భాస్కర్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీపీ సుకర సునీతా బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, మారం ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్‌లు ఆవుల జ్యోతి, మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరి బాబూరావు, జగన్నాథం మోహన్‌బాబు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీరెడ్డి, మాజీ సాగర్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు యరమల మధుసూదన్‌రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటు పోలయ్య, నాయకులు మజ్జువలి, గుంటూరి కృపానందం, ఏసుదాసు, అన్నవరపు రవి, బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి, కుంటా అచ్చారావు, పానుగంటి కోటేశ్వరరావు, చిరంజీవి, డగ్లస్, దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, చెరుకూరి జగన్, భిక్షాలురెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలో శనివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్‌లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌లు కట్ చేసి ఆనందోత్సాహాల నడుమ స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, సొసైటీ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, యక్కంటి మల్లారెడ్డి, యక్కంటి లింగారెడ్డి, దూదేకుల ఖాశింపీరా, దర్శనం నాగయ్య, దూదేకుల రసూల్, చంద్రకాంత్ నాయక్, కృష్ణారెడ్డి, పల్లా మల్లికార్జునరావు, సుబ్బారావు, అల్లు రాంభూపాల్‌రెడ్డి, బొగ్గరపు రమేష్, వల్లభనేని పవన్‌కుమార్, నాగేశ్వరరావు, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, మాండ్ల వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, రమణయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

దొనకొండ: వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్, చందవరం బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి కేకు కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. నూనె వెంకటరెడ్డి, భీమిని వెంకటేశ్వర్లు, బాపనపల్లి శ్రీను, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కసిబిసి నాగరాజు, తాల్లూరు నగేష్, ఆది సుబ్బారావు, గుంటు జాకోబు, పాతకోట కోటిరెడ్డి, యామిని బ్రహ్మరెడ్డి, కన్నెధార వెంకట సుబ్బయ్య, బత్తుల వెంకట సుబ్బయ్య, ఇండ్ల శ్రీనివాసులు, పులిమి శివ, విప్పర్ల సుబ్బయ్య, ఎగ్గోని కృష్ణారెడ్డి, వై.నాగేశ్వరరావు, సయ్యద్ ముజాయిద్, వల్లపునేని వీరాచారి, సైరాభాను, దుగ్గెంపూడి నాగేశ్వరరావు, తమ్మనేని సుబ్బారెడ్డి, జొన్నకూటి సుబ్బారెడ్డి, గుడిపాటి నాసరయ్య, కె.ప్రసాద్, పిక్కిలి అంకయ్య, గోనె జాకోబు, మైలా సత్యనారాయణరెడ్డి, బుజ్జి, రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెసల చిన్న నారాయణరెడ్డి, పెసల శ్రీకాంత్‌రెడ్డి, కొత్తం శ్రీనివాసరెడ్డి, వెర్రి అంజిరెడ్డి, సయ్యద్ అయూబ్, నందం వెంకట్రావు, గార్లపాటి సాలయ్య పాల్గొన్నారు.

కొచ్చెర్లకోటలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి యూత్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గొంగటి పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసి పంచి పెట్టారు. గొంగటి పెద్దిరెడ్డి, వినుకొండ కొండలరావు, వినుకొండ లాజర్, వినుకొండ సునీల్, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, బి.అంకయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, జి.యల్లయ్య పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

పెద్దారవీడు: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలోని 19 పంచాయతీల పరిధి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు కేక్‌లు కట్ చేశారు. తొలుత దివంగతనేత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవరాజుగట్టులో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కరరెడ్డి సౌజన్యంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జీ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు వజ్రాల ఆదిరెడ్డి, నాయకులు మెట్టు నాగార్జునరెడ్డి, రేలా రమణారెడ్డి, మూల సత్యంరెడ్డి, నరాల రామచంద్రయాదవ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ సోంటి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు బుల్లం వంకటనర్సయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, గోగుల మూడి లింగారెడ్డి, పోతిరెడ్డి నాగిరెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు కండె గంగయ్య, నాయకులు శివ, రమేష్, వెంకటేశ్వర్లు, కాశీం, రమణారెడ్డి, షేక్ మౌలాలీ, జక్రయ్య, కృష్ణ, నాగయ్య, వెంకటనారాయణ, గంథం కృష్ణ, నుసుం ప్రతాపరెడ్డి, ఎన్వీ నాగిరెడ్డి, నుసుం బుజ్జి, యంగల ప్రసాద్, వంకాయలపాటి శ్రీను, వడ్డె రమేష్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, దగ్గుల గోపాల్‌రెడ్డి, రోశిరెడ్డి, భాస్కరరెడ్డి, సుబ్రహ్మణ్యం, సరళ పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు సుబ్బారావు, పొన్న వెంకటలక్ష్మి, ఆళ్ల కృష్ణారెడ్డి, శంభిరెడ్డి, సుబ్రహ్మణ్య శాస్త్రి పాల్గొన్నారు.

తాళ్లూరు: మండలంలోని పలు గ్రామాలల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ తూము సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పలువురికి పులిహోర, తిను బండారాలు పంచి పెట్టారు. వీఐ సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, మారం ఇంద్రసేనారెడ్డి, మేగడం చంద్రశేఖర్‌రెడ్డి, కోటా కృష్ణారెడ్డి, తూము బాలకృష్ణారెడ్డి, జక్కల రామకృష్ణ, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధు, ప్రభుదాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ సెంటర్ జరిగిన కార్యక్రమంలో కార్యకర్తల హర్షధ్వానాల మధ్య వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు వాగ్యానాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు కొనియాడారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, రవణారెడ్డి, ఏసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, పంది గంగరాజు, రోశిరెడ్డి, గడ్డం సుబ్బయ్య, గాలిరెడ్డి, జానకి రఘు, కాశయ్య, ప్రసాద్, జక్కె వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, మస్తాన్‌రెడ్డి, మహిళా నాయకులు ఉడుముల అరుణ, రమణమ్మ పాల్గొన్నారు.



కురిచేడు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



త్రిపురాంతకం: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాళ్లూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



దర్శి: చీరల పంపిణీకి హాజరైన పేద మహిళలు



వై.పాలెం: పాలుట్లలో జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గిరిజనులు



పెద్దదోర్నాల: చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దారవీడు: దేవరాజుగట్టులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కృష్ణారెడ్డి, చలమారెడ్డి



దొనకొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



పుల్లలచెరువు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

క్రీస్తు మార్గం అనుసరణీయం



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ


- ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి

దర్శి: క్రీస్తు మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజంపల్లిలో మెగా సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను ఘనంగా సత్కరించారు. పాస్టర్ గుంటూరు కృపానందం దైవసందేశం అందించారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, సాయం చేసే గుణం కలిగి ఉండాలని చెప్పారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ వనం అన్నపూర్ణమ్మ, మాజీ జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజంలో వెలుగులు నింపేది క్రిస్మస్

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: క్రిస్మస్ పర్వదినం సమాజంలో నూతన వెలుగులు తీసుకొస్తుందని స్థానిక శాసన సభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మానేపల్లిలో శుక్రవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేయడంతో పాటు క్రిస్మస్ దీపాలు వెలిగించారు. అనంతరం తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రబోధించిన శాంతి, కరుణ, ప్రేమ, దయాగుణాలను అలవర్చుకుని పాటించాలని, ప్రపంచమంతా కులమతాలకు అతీతంగా చేసుకునే గొప్ప పండగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు దైవగీతాలు అలపించారు. సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోటిరెడ్డి, సీనియర్ నాయకుడు ఉమామహేశ్వరెడ్డి, బసివిరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, వీరారెడ్డి, రోసిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం సుబ్బయ్య, ప్రసాద్, మహిళా నాయకులు ఉడుముల అరుణ, రమణమ్మ వివిధ గ్రామాలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు.



పుల్లలచెరువు: సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి

పసుపుగల్లులో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

- హాజరైన ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మ

ముండ్లమూరు (దర్శి): మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పయనిస్తామని దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగల్లులో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రూ.3 లక్షల నగదుతో వాటర్ ప్లాంట్, కూలింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జగనన్న పుట్టిన రోజు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మలకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పూల మాలలతో ఘనంగా సత్కరించారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ తన భర్త బూచేపల్లి సుబ్బారెడ్డి అడుగు జాడల్లో తన కుమారుడు శివప్రసాద్ రెడ్డి నడుస్తున్నారన్నారు. నలుగురికి సాయం చేసే గుణం సుబ్బారెడ్డి నుంచి తన కుమారుడుకి కూడా వచ్చిందని చెప్పారు. ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్‌ల సంఘ మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, మాజీ జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, ముతికేపల్లి కృష్ణారెడ్డి, బంకా నాగిరెడ్డి, భిక్షాలురెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



శుద్ధి నీటిని అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

భూసమస్యల పరిష్కారమే ధ్యేయం

పెద్దారవీడు: భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శైలేంద్రకుమార్ తెలిపారు. మండలంలోని తంగిరాలపల్లి ఎంపీపీ పాఠశాల అవరణలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపుతామన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ గోపి, సర్వేయర్ రామగోపాలరెడ్డి, వీఆర్వో అనందరావు, స్థానికులు తోకల యల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

పెద్దారవీడు: మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని ఎంపీడీఓ జాన్‌సుందరం పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఎంపీడీఓ మాట్లాడుతూ నాటిన మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని, జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చెట్లపై పక్షులు గూళ్లు పెట్టుకోవడం ద్వారా వాటి జీవనానికి ఆశ్రయం ఇచ్చిన వాళ్లమవుతామన్నారు. ఈఓఆర్డీ రాజ్‌కుమార్, స్థానికులు గొట్టం శ్రీనివాసరెడ్డి, కోనంగి పాలంకయ్య, వెన్నా బోడిరెడ్డి, పాండుగుల సుబ్బారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచి పోరాడితేనే నాయకుడు

- జగనన్నను స్ఫూర్తిగా తీసుకొని సేవలందించాలి
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ప్రజల పక్షం నిలిచి పోరాడగల శక్తి ఉన్నవాడే నాయకుడవుతాడని, తమ అధినాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సేవలు అందించినప్పుడే పేదల మెప్పు పొందగలుగుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం అధికార కూటమి ప్రభుత్వంతో పోరాటం చేయలేని వారు పార్టీలో పనిచేయలేరని, కేవలం నాయకత్వం కోసం ప్రాకులాడటం సరైన పద్ధతి కాదని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రయత్నించిన వారే పార్టీలో ఎదగగలుగుతారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి పదవులతో పాటు రాష్ట్ర స్థాయిలో 29 విభాగాలు ఉన్నాయని, ఆయా పదవులకు న్యాయం చేసేందుకు ముందుకు వచ్చిన వారిలో మెరుగైన వారిని ఎంపిక చేసుకుంటామని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మందుల ఆదిశేషు పాల్గొన్నారు.



నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

సారాబట్టీలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

పెద్దదోర్నాల: మండల పరిధిలోని కొత్తూరు పరిసర ప్రాంతాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తృత దాడులు నిర్వహించి భారీగా నిల్వ ఉంచిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి వినియోగించే డ్రమ్ములను సైతం స్వాధీనం చేసుకున్నారు. దాడులకు సంబంధించి మార్కాపురం ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి కథనం ప్రకారం.. మండల పరిధిలోని కొత్తూరు పరిసర ప్రాంతాల సమీపంలో నాటుసారా తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించి 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. దీంతో పాటు సారా తయారీకి వినియోగించే డ్రమ్ములను సైతం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలను పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన స్పష్టం చేశారు.



దాడుల్లో ఎక్సైజ్ అధికారులు